
**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారుడు



# ప్రవచనము మరియు వ్యక్తిగత బయల్పాటు

యేసు క్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘము ఎల్లప్పుడు ప్రవక్తలు మరియు అపొస్తలుల చేత నడిపించబడుచున్నది, వారు నిరంతరము పరలోకము నుండి నడిపింపు పొందుచున్నారు.

ఆ దైవిక మాదిరి కూడ నిజముగా ప్రాచీనమైనది. బైబిలులో మనము నేర్చుకున్నాము, "తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలుపరచకుండ ప్రభువైన యెహోవా యేమియు చేయడు" (ఆమోసు 3:7).

ప్రవక్త జోసఫ్ స్మిత్ ద్వారా మన కాలములో దేవుడు మరలా మాట్లాడాడు. ఆయన ప్రవక్త జోసఫ్ స్మిత్ ద్వారా యేసు క్రీస్తు యొక్క సువార్తను దాని సంపూర్ణతయందు బయల్పరిచారు. దాని తాళపు చెవులు, దాని హక్కులు, శక్తులు, మరియు యాజకత్వము యొక్క పరిశుద్ధ శక్తి యొక్క విధులన్నిటితో తన యాజకత్వమును ఆయన పునస్థాపించారు.

మన కాలములో, జీవిస్తున్న ప్రవక్తలు మరియు అపొస్తలులు, తండ్రియైన దేవుని మరియు ప్రభువైన యేసు క్రీస్తు నుండి అధికారముతో మాట్లాడుటకు, బోధించుటకు, మరియు నడిపించుటకు అధికారమివ్వబడ్డారు. రక్షకుడు ప్రవక్తతో చెప్పాడు, "ప్రభువైన నేను సెలవిచ్చిన దానినే, నేను మాట్లాడాను, మరియు నన్ను నేను మినాహాయించుకోను; మరియు పరలోకములు మరియు భూమి గతించినప్పటికిని, నా మాట గతించదు, కాని సమస్తము నెరవేర్చబడును, నా స్వంత స్వరము చేత లేక నా సేవకుల స్వరము చేతనైనా, అది ఒక్కటే" (సి మరియు ని 1:38).

సంవత్సరములో రెండుసార్లు సర్వసభ్య సమావేశములో, ఆయన సేవకులనుండి మన కొరకు ప్రభువు యొక్క వాక్యమును వినే అవకాశముతో మనము దీవించబడ్డాము. అది వెలను మించిన విశేషావకాశము. కాని ఆ అవకాశము యొక్క విలువ ఆ సేవకులకు అవి ఇవ్వబడిన అదే ఆత్మ యొక్క ప్రభావం క్రింద మాటలను మనము పొందుతామా అన్నదానిపై ఆధారపడును (సి మరియు ని 50:19–22 చూడుము). వారు పరలోకము నుండి నడిపింపును పొందినట్లుగా, మనము కూడ పొందాలి. దానికి మననుండి అదే ఆత్మీయ ప్రయత్నము అవసరము.

### "మీ పని చేయుము"

సంవత్సరాల క్రితం పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క సభ్యులలో ఒకరు సర్వసభ్య సమావేశము కొరకు తాను సిద్ధం చేస్తున్న ప్రసంగమును చదవమని నన్ను అడిగారు. నేను కోరములో చిన్న సభ్యుడను. ప్రభువు తనను మాట్లాడమని కోరుచున్న మాటలను కనుగొనుటకు నేను ఆయనకు సహాయపడునట్లు తన నమ్మకముచేత నేను గౌరవించబడ్డాను. "ఓహ్, ఇది ప్రసంగము యొక్క 22వ ప్రతి," అని చిరునవ్వుతో ఆయన నాతో చెప్పారు.

గొప్ప ఉద్ఘాటనతో ప్రేమ, దయగల అధ్యక్షులు హెరాల్డ్ బి. లీ (1899–1973) గతములో నాకు ఇచ్చిన సలహా నాకు గుర్తున్నది: "హాల్, నీవు బయల్పాటు పొందాలని కోరిన యెడల, నీ పని చేయాలి."

ఆ 22వ ప్రతిని నేను చదివాను, ఎక్కువగా ఆలోచించాను మరియు దానిగురించి ప్రార్థన చేసాను. పరిశుద్ధాత్మ యొక్క ప్రభావం క్రింద నాకు సాధ్యమైనంత మంచిగా నేను అధ్యయనము చేసాను. ఆ కోరము సభ్యుడు తన ప్రసంగము ఇచ్చేసరికి, నా పని నేను చేసాను. నేను సహాయపడ్డానో లేదో నాకు తెలియదు, కాని ప్రసంగము ఇవ్వబడుట వినినప్పుడు, నేను మారానని నాకు తెలుసు. నేను చదివిన మరియు ఆయన మాట్లాడిన మాటలను మించి సందేశాలు నాకు కలిగాయి. నేను ప్రతిలో చదివిన దానికంటె ఆ మాటలు గొప్ప అర్ధమును కలిగియున్నవి. సందేశము నా కొరకు ఉద్దేశించబడినదిగా కనబడింది, నా అవసరాలకు తగియున్నది.

బయల్పాటు మరియు ప్రేరేపణ అవసరమైన వారికి ఇచ్చుటకు వారి కొరకు ఆయన కలిగియున్న సందేశమును పొందుటకు దేవుని యొక్క సేవకులు ఉపవాసముండి ప్రార్థన చేస్తారు. ఆ అనుభవమునుండి మరియు దానివలె అనేకమైన మిగిలిన వాటినుండి నేను నేర్చుకొన్నది, ఏమనగా, జీవిస్తున్న ప్రవక్తలు మరియు అపొస్తలులను వినుట నుండి లభ్యమగు గొప్ప ప్రయోజనాలను పొందుటకు, బయల్పాటును పొందుటకు మనకై మనము మూల్యము చెల్లించాలి.

ఆయన సందేశమును విను ప్రతీ ఒక్కరిని ప్రభువు ప్రేమిస్తున్నారు, మరియు ఆయన ప్రతీ ఒక్కరి హృదయాలను మరియు పరిస్థితులను ఎరుగును. నిత్య జీవమునకు మార్గము వెంబడి అతడు లేక ఆమె మార్గమును ఎన్నుకొనుటకు ప్రతీ వ్యక్తికి సరిగా సహాయపడు దిద్దుబాటు, ప్రోత్సాహము సువార్త సత్యమును ఆయన ఎరుగును.

సర్వ సభ్య సమావేశము యొక్క సందేశాలను విని, చూచువారు కొన్నిసార్లు తరువాత ఇలా ఆలోచిస్తారు, "నేను దేనిని సరిగా గుర్తుంచుకొన్నాను?" మన జవాబు ఇలా ఉండాలని మనలో ప్రతీ ఒక్కరిని ప్రభువు ఆశిస్తున్నారు. "నా పరలోక తండ్రి మరియు రక్షకుడిని సంతోషపరచుటకు నేను చేయగల దానిని నా మనస్సు మరియు ఆత్మలో ఆత్మ యొక్క స్వరమును నేను అనుభూతిచెందినప్పుడు ఆ క్షణాలను నేను ఎప్పటికీ మరచిపోను."

మనము ప్రవక్తలు మరియు అపొస్తలులను వినినప్పుడు మరియు దానిని పొందుటకు విశ్వాసమునందు పనిచేసినప్పుడు, అధ్యక్షులు లీ చెప్పినట్లుగా, మనము ఆ బయల్పాటును పొందుతాము. అనుభవమునుండి మరియు ఆత్మ యొక్క సాక్ష్యము చేత అది సత్యమని నేను ఎరుగుదును.

---

**ఈ బోధన నుండి సందేశము**

తన కోరము సభ్యుని యొక్క సర్వ సభ్య సమావేశ ప్రసంగము యొక్క ప్రతిని చదవటం గురించి అధ్యక్షులు ఐరింగ్ యొక్క వృత్తాంతమును బిగ్గరగా చదువుటకు ఆలోచించుము. "బయల్పాటు పొందుటకు మూల్యము ఏమిటి?" అని మీరు అడగవచ్చు. మీ చర్చ తరువాత, రాబోయే సర్వసభ్య సమావేశ సందేశాలను "(దేవుని యొక్క) సేవకులకు అవి ఇవ్వబడినట్లుగా అదే ఆత్మ యొక్క ప్రభావము క్రింద" పొందుటకు ఒక ప్రణాళికను ఆలోచించుటకు మరియు అమలుపరచుటకు మీరు దర్శించువారిని మీరు ఆహ్వానించవచ్చును.

## యువత

# ఒక సర్వసభ్య ప్రసంగము ద్వారా పరలోక తండ్రి నాతో మాట్లాడాడు

**ఆన్నీ లాలెస్కా ఆల్విస్ డి సౌజా చేత**

విశ్వవిద్యాలయములో నేను ఏమి చదవాలని నాకు సందేహాలున్నాయి. అనేకమంది జనులు నేను తీసుకోవాలని కోరిన విషయము గురించి చెడ్డగా మాట్లాడారు, కనుక నా నిర్ణయముతో ఆయన అంగీకరిస్తున్నారో లేదో చూచుటకు నేను ప్రభువుకు ప్రార్థన చేసాను.

మరుసటి రోజు లియహోనాలో ఒక సర్వ సభ్య సమావేశ ప్రసంగమును నేను చదువుచుండగా, నా జవాబు వచ్చింది. ఆయన నా కొరకు ఎన్నుకొనరని –నేను మాత్రమే ఆ నిర్ణయాన్ని చేయాల్సి ఉన్నదని —పరలోక తండ్రి నాతో చెప్పుచున్నట్లుగా నేను అనుభూతిచెందాను. నేను దేనిని ఎంపిక చేసినప్పటికిని, విజయాన్ని పొందటానికి నేను కష్టపడి పనిచేయాలని నాకు తెలుసు.

నా ప్రార్థన జవాబివ్వబడిందని నాకు తెలుసు. పరిశుద్ధాత్మ యొక్క నిర్ధారణ నాకు ఒక నిర్ణయము చేయటానికి సహాయపడింది. నా శ్రేష్టమైన ప్రయత్నాలను చేయటం నేను నేర్చుకున్నాను మరియు పరలోక తండ్రి నాకు సహాయపడతారని తెలుసు.

*రచయత బ్రెజిల్ సెర్జిపిలో నివసిస్తున్నారు.*

## పిల్లలు

# ప్రవక్తను వెంబడించుము

ప్రవక్తలు మరియు అపొస్తలులు పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తు కొరకు మాట్లాడతారు. యేసును ఎలా వెంబడించాలో వారు మనకు బోధిస్తారు. మనము చేయాలని ప్రవక్త మరియు అపొస్తలులు అడిగిన కొన్ని విషయాలేవి?

© 2016 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *First Presidency Message, April 2016* యొక్క అనువాదము.  Telugu. 12864 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# మన నిత్య తండ్రియైన దేవుని యొక్క కుమార్తెలు

ప్రార్థనాపూర్వకంగా ఈ విషయాలను అధ్యయనం చేయుము మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు కోరుము. "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" గ్రహించుట దేవునియందు మీ విశ్వాసమును ఏవిధంగా హెచ్చించును మరియు దర్శించు బోధన ద్వారా మీ కావలి కాయువారిని ఏవిధంగా దీవించును? ఎక్కువ సమాచారము కొరకు, చూడుము, *reliefsociety.lds.org* దర్శించండి.

"మనము దేవుని సంతానము" (అపొస్తలుల కార్యములు 17:29) అని లేఖనాలు మనకు బోధిస్తున్నాయి. ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క భార్య ఎమ్మా స్మిత్‌ను, "నా కుమార్తె" అని దేవుడు సూచించాడు. మనలో ప్రతిఒక్కరం, "పరలోక తల్లిదండ్రుల యొక్క . . . ప్రియమైన ఆత్మ కుమార్తె," అని కుటుంబ ప్రకటన మనకు బోధించును.[1]

"(మర్త్యత్వమునకు ముందు) రాజ్యములో, మనము మన నిత్య స్త్రీ గుర్తింపు గురించి నేర్చుకున్నాము," అని ఉపశమన సమాజము ప్రధాన అధ్యక్షత్వములో మొదటి సలహాదారిణి, కారోల్ ఎమ్. స్టీఫెన్ చెప్పారు. "భూమిమీదకు మన మర్త్య ప్రయాణము ఆ సత్యములను మార్చలేదు."[2]

"మీ పరలోకమందున్న తండ్రి మీ పేరు ఎరిగియున్నాడు మరియు మీ పరిస్థితి ఎరుగును," అని పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ జెఫ్రి ఆర్. హాలండ్ చెప్పారు. "ఆయన మీ ప్రార్థనలను ఆలకించును. మీ భయములు మరియు నిస్పృహలు కలిపి మీ ఆశలు మరియు స్వప్నములను ఆయన ఎరుగును."[3]

"మనలో ప్రతిఒక్కరు దేవుని యొక్క కుటుంబమునకు చెందియున్నారు మరియు అవసరమైయున్నారు," సహోదరి స్టీఫెన్ చెప్పారు. "భూలోక కుటుంబాలన్నీ భిన్నంగా కనబడతాయి. బలమైన సంప్రదాయ కుటుంబాలను కట్టుటకు మనకు సాధ్యమైనంతగా మనము చేస్తున్నప్పుడు, దేవుని యొక్క కుటుంబములో సభ్యత్వము ఏ రకమైన స్థాయిపై అనిశ్చితమైనదికాదు—వివాహ స్థాయి, మాతాపితృత్వ స్థాయి, ఆర్థిక స్థాయి, సామాజిక స్థాయి, లేక సామాజిక మీడియాలో మనము పోస్టు చేసే స్థాయి కూడ."[4]

### *అదనపు లేఖనాలు*

యిర్మీయా 1:5; రోమా 8:16; సిద్ధాంతము మరియు నిబంధనలు 76:23–24

### *మన చరిత్ర నుండి*

మొదటి దర్శనములో తన వివరణలో,[5] ప్రవక్త జోసఫ్ స్మిత్—మన పరలోక తండ్రి మన పేరును ఎరుగునని కలిగిన—అనేక సత్యములను రుజువు చేసాడు.

ఏ సంఘములో చేరాలో తెలుసుకొనుటకు చిన్న జోసఫ్ ప్రయాసపడ్డాడు మరియు యాకోబు 1:5లో నడిపింపు కనుగొన్నాడు. తాను దేవునిని అడగాలని జోసఫ్ ముగించాడు.

1820లో ఒక వసంతకాలపు ఉదయాన, అతడు చెట్ల పొదల వద్దకు ప్రార్థన చేయటానికి వెళ్ళాడు కాని వెంటనే కొంత చీకటి శక్తి చేత స్వాధీనపరచబడ్డాడు. దాని గురించి అతడు వ్రాసాడు:

"గొప్ప అప్రమత్తమైన ఈ సమయములో, నేను ఖచ్చితంగా నా తలపై సూర్య కాంతిని మించిన, ఒక వెలుగు స్తంభమును చూసాను, అది నాపై పడేంత వరకు క్రమంగా క్రిందకు దిగింది.

"అది కనబడిన వెంటనే నన్ను బంధించిన శత్రువు నుండి విడిపించబడుటను నాకై నేను కనుగొన్నాను. వెలుగు నాపై పడినప్పుడు, నేను ఇద్దరు వ్యక్తులను చూసాను, వారి ప్రకాశము మరియు మహిమ సమస్త వర్ణనను ధిక్కరించును, గాలిలో నాపైగా నిలబడియున్నారు. వారిలో ఒకరు నా పేరు పిలుస్తూ, మరొకరిని సూచిస్తూ నాతో అన్నారు—ఈయన నా ప్రియమైన కుమారుడు. ఆయనను ఆలకించుము!" (జోసఫ్ స్మిత్—చరిత్ర 1:16–17).

**వివరణలు**

1. "The Family: A Proclamation to the World,"*Liahona,* Nov. 2010, 129.
2. Carole M. Stephens, "The Family Is of God,"*Liahona,* May 2015, 11.
3. Jeffrey R. Holland, "To Young Women,"*Liahona,* Nov. 2005, 28.
4. Carole M. Stephens, "The Family Is of God," 11.
5. See Gospel Topics, "First Vision Accounts."

***దీనిని ఆలోచించుము***

మీరొక దేవుని కుమార్తె అని తెలుసుకొనుట మీ నిర్ణయాలను ఏవిధంగా ప్రభావితం చేస్తుంది?

© 2016 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *Visiting Teaching Message, April 2016* యొక్క అనువాదము. Telugu 12864 421